క్లుప్తంగా

పీవీ రావుకు ఘన నివాళి



నిజామాబాద్‌నాగారం: మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీ రావు జయంతి సందర్భంగా బుధవారం నగరంలో మాల మహానాడు ప్రతినిధులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గైని గంగారం, జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్ మాట్లాడుతూ.. దళితుల అభివృద్ధి కోసంఅలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు పీవీ రావు అని కొనియాడారు. నాయకులు హరీష్, శ్రీనివాస్, రాజు, సుభాష్, సంజీవ్ పాల్గొన్నారు

బీడీ కార్మికుల కష్టాలు తీరుస్తాం



ఖలీల్‌వాడి: రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీడీ కార్మికుల కష్టాలు తీరుస్తామని కాంగ్రెస్ నాయకుడు, మాజీ మేయర్ సంజయ్ పేర్కొన్నారు. నగరంలోని కోటగల్లీలో బుధవారం ఆయన బీడీకార్మికులతో మాట్లాడారు. బీడీ కార్మికులు వారి సమస్యలను మాజీ మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. వైఎస్సార్ హయాంలో బీడీ కార్మికుల సమస్యలను తీర్చారని, ఇప్పుడు పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే కార్మికుల సమస్యలను తీరుస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో బీడీకార్మికుల మద్దతు ఉండాలని తెలిపారు. నాయకులు సాగర్, ప్రమోద్, శ్రీనివాస్, రమేష్, భరత్, కిట్టు పాల్గొన్నారు.

టైడ్ డయాగ్నోస్టిక్ ల్యాబ్ ప్రారంభం



నిజామాబాద్ సిటీ: నగరంలో కొత్తగా ఏర్పాటు చేసిన టైడ్ డయాగ్నోస్టిక్ ల్యాబ్‌ను బుధవారం అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల గణేశ్‌గుప్తా, మేయర్ నీతూకిరణ్, వ్యాపారవేత్త రాకేష్‌రెడ్డి, కో–ఫౌండర్ కంపెనీ సీఈవోతో కలిసి ప్రారంభించారు. నిర్వాహకులు సంతోష్, సుభాష్, వంశీకృష్ణ గౌడ్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నిధుల మంజూరు



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఆరే క్షత్రియ సంఘం భవనం నిర్మాణానికి బుధవారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేశ్ గుప్తా రూ.7.20లక్షల నిధులు మంజూరుకు సంబంధించిన ప్రొసిడీంగ్‌కాపీని సంఘ సభ్యులకు అందజేశారు. సంఘం అధ్యక్షుడు అంబాదాస్, ప్రతాప్ సభ్యులు పాల్గొన్నారు.

విధుల్లో చేరనున్న ఇన్‌చార్జి ఎంహెచ్‌వో

నిజామాబాద్‌నాగారం: నగర కార్పొరేషన్‌లో మున్సిపల్ సానిటేషన్ ఇన్‌చార్జి ఎంహెచ్‌ఓ సాజీద్‌అలీ గురువారం విధుల్లో చేరనున్నారు. ఆయన నెల రోజుల పాటు వ్యక్తిగత సెలవుల్లో హజ్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. సెలవులు పూర్తి చేసుకొని విధుల్లోకి రావడంతో సాజీద్ అలీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి ఎంహెచ్‌వోగా డిప్యూటీ కమిషనర్ అలీం బాధ్యతలు కొనసాగించారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

రుద్రూర్: చందూర్ మండల కేంద్రంలోని మ్రి బౌడ, గొల్లపేట్ ప్రాంతాల్లో నిరుపేదలకు గతంలో పంపిణీ చేసిన ఇళ్ల స్థలాలు చూయించాలని జెడ్పీటీసీ రమావత్ అంబర్‌సింగ్, వైస్ ఎంపీపీ దశాగౌడ్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం లబ్ధిదారులతో కలిసి తహసీల్దార్ వసంతకు వినతిపత్రాన్ని అందజేశారు. రెవెన్యూ అధికారులు 13 ఏళ్ల క్రితం ఈ ప్రాంతాల్లో సుమారు వంద మందికి ఇళ్ల స్థలాల పట్టాలు అందజేశారు. సరిహద్దులు చూపకపోవడంతో లబ్ధిదారులు రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ వసంత మాట్లాడుతూ.. వారం రోజుల్లో ప్లాట్లకు నంబర్లు వేసి రోడ్లు మార్కింగ్ చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఉన్నారు.

ఎస్సెస్సీ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ

- నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో పలువురు విద్యార్థులకు 10 జీపీఏ
- జక్రాన్‌పల్లి మండలంలో 97.27 శాతం ఉత్తీర్ణత

డిచ్‌పల్లి/జక్రాన్‌పల్లి/ఇందల్వాయి/మోపాల్(నిజామాబాద్‌రూరల్)/ధర్పల్లి/సిరికొండ: పదో తరగతి (ఎస్సెస్సీ) పరీక్ష ఫలితాల్లోనిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల పరిధిలోని అన్ని మండలాలు, గ్రామాల్లోగల ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు ఉత్తమ ఫలితాలను సాధించాయి. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదోతరగతి పరీక్షా ఫలితాల్లో డిచ్‌పల్లి మండలం 86.88 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో రాజగంగారాం తెలిపారు. మండలంలోని 9 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ఒక ప్రైవేట్ హైస్కూల్ 100 శాతం ఫలితాలు సాధించాయి. అలాగే ధర్మారం(బి) గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు శివాణి, స్వప్న 10/10 జీపీఏ సాధించారు. సిరికొండ మండలంలో 89.53 శాతం ఉత్తీర్ణత నమోదైంది.సిరికొండ సత్యశోధక్ పాఠశాల విద్యార్థి సిద్ధార్థ్ 9.8 జీపీఏ, ఆదర్శ పాఠశాల విద్యార్థి రిష్మిత 9.8 జీపీఏ సాధించారు. జక్రాన్‌పల్లి మండలంలో 97.27 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జక్రాన్‌పల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు విష్ణుచరణ్‌గౌడ్, వివేక్ 10 జీపీఏ సాధించి మండల టాపర్లుగా నిలిచారు. ఇందల్వాయి మండలంలో 72.45శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. కేజీబీవీ, అన్సాన్‌పల్లి పాఠశాలలు మా త్రమే వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. మోపాల్ మండలంలో 89.50శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. బోర్గాం(పి) జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు నికేతన్, ప్రమోద్, సౌమ్య, కంజర్ బాలికల గురుకుల విద్యార్థి నేనావత్ శిరీష 10 జీపీఏ సాధించారు. నగరంలో ఆటో నడుపుతూ నివాసముండే జ్యోతి, బాలనర్సయ్యల కుమార్తె సౌమ్య 10 జీపీఏ పాయింట్లు సాధించింది. ధర్పల్లిలోని లిటిల్ హార్ట్స్ హైస్కూల్ విద్యార్థి నివాస్‌రెడ్డి 10జీపీఏ సాధించి మండల్ టాపర్‌గా నిలిచారు.

10 జీపీఏ సాధించిన విద్యార్థులు




డి శివాణి, ఎం స్వప్న
ధర్మారం(బి) గురుకుల పాఠశాల




విష్ణుచరణ్‌గౌడ్, వివేక్
జక్రాన్‌పల్లి మోడల్ స్కూల్



ప్రమోద్, బోర్గాం(పి) జెడ్పీహెచ్‌ఎస్



శిరీష, కంజర్ బాలికల గురుకులం



నివాస్‌రెడ్డి, ధర్పల్లి లిటిల్ హార్ట్స్ హైస్కూల్

ఆశా వర్కర్ల పరీక్షను రద్దు చేయాలి

- ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మీ
- కలెక్టరేట్ ఎదుట ధర్నా

సుభాష్‌నగర్: ఆశావర్కర్లకు నిర్వహించే పరీక్షను వెంటనే రద్దు చేయాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలను ఉధృతం చేస్తామని ఆశావర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మీ హెచ్చరించారు. ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా జయలక్ష్మీ మాట్లాడుతూ.. ఆశాలు 18 ఏళ్లుగా అనేక రకాలుగా ప్రజలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. సర్వేలతోపాటు కంటి వెలుగు, పల్లె దవాఖానాలు, ఇలా ఉదయం 9నుంచి సాయంత్రం 4గంటల వరకు పనులు చేయించుకుంటుందని పేర్కొన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి సేవలందిస్తే.. పరీక్షల పేరుతో ఇంటికి పంపించాలనే యోచనను విరమించుకోవాలని డిమాండ్‌చేశారు. ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని, అధికారుల వేధింపులు ఆపాలని కోరారు. ప్రతినెల 5వ తేదీలోపు జీతాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఆశావర్కర్లకు పరీక్ష ఏంటని, ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేవని, డీఎంహెచ్‌వోతో చర్చించి జాయింట్ సమావేశం ఏర్పాటు చేస్తానని యూనియన్ నాయకులకు కలెక్టర్ హామీనిచ్చారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్, యూనియన్ కార్యదర్శి విజయ, ప్రతినిధులు రేణుక, రాజమణి, బాలమణి, రమ, విజయ, దివ్య, సుజాత, స్వప్న, సుకన్య, భూలక్ష్మీ, శాంతి, లావణ్య, నీలోఫర్, రాధ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశావర్కర్లు

జేపీఎస్, వీవోఏల సమ్మెకు మద్దతు

ఖలీల్‌వాడి: జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, వీవోఏలు చేస్తున్న సమ్మెకు బుధవారం ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముత్తెన్న, సుధాకర్‌తోపాటు నేతలు దీక్షా శిబిరాన్ని సందర్శించి, సంఘీభావం తెలిపారు. అనంతరం నగరంలోని కోటగల్లీలోని శ్రామికభవన్ ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సమ్మె చేస్తున్న సిబ్బంది సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు వెంకన్న, జిల్లా నాయకులు లింగం, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి సుధాకర్ సైతం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, వీఏఓలు చేపట్టిన సమ్మెకు మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం వ్యక్తిగత సలహాదారులను పెట్టుకొని ప్రజాధనం వృథా చేయవద్దని కోరుతున్నామన్నారు.



నగరంలోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

ఆధ్యాత్మికం

విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ప్రారంభం



డిచ్‌పల్లి: మండలంలోని సాంపల్లి గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన చౌడమ్మ ఆలయంలో మూడురోజుల పాటు నిర్వహించే విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ప్రతిష్ఠాపన విగ్రహాలను నూతన ఆలయం వరకు ఊరేగించారు. అలాగే ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు.

12నుంచి ప్రతిష్ఠాపనోత్సవాలు



డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లి శివారులోగల ఉమా మహేశ్వర ఆలయం ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఈనెల 12నుంచి 14వ వరకూ నిర్వహిస్తున్నట్లు ఆలయ, గ్రామకమిటీ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. 11న సాయంత్రం 6 గంటల నుంచి విగ్రహాల ఊరేగింపు ఉంటుందన్నారు. హంపీ విరూపాక్ష విద్యారణ్య మహాస్వామి వారి కరకమలములతో ఉత్సవాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. మూడ్రోజులపాటు అన్నదానం ఏర్పాటుచేశామని, జాతర కొనసాగుతుందని కమిటీ ప్రతినిధులు తెలిపారు.

క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి కప్ – 2023లో పాల్గొనడానికి 15 నుంచి 36 ఏళ్ల వయస్సుగల మహిళలు, పురుషులు ఆసక్తి ఉన్నవారు తమ పేర్లు వ్యక్తిగతంగా కానీ, టీమ్ వైస్‌గా కానీ ఎంపీడీఓ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ లింగం ఒక ప్రకటనలో తెలిపారు. మే 15, 16, 17తేదీల్లో మోపాల్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో పోటీలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. మండలస్థాయిలో 5 విభాగాలు అథ్లెటిక్స్ (100 మీటర్లు, 400 మీటర్లు), ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు ఉంటాయన్నారు. విజేతలకు ప్రోత్సాహకాలు ఇస్తామని, ప్రతి క్రీడ నుంచి గెలిచిన టీమ్‌ను జిల్లాస్థాయికి పంపిస్తామన్నారు. మిగతా వివరాలకు 98480–95065, 94935–44919ను సంప్రదించాలని ఆయన సూచించారు.

డిచ్‌పల్లి: ఈ నెల 15నుంచి 17వరకు మండలంలోని డిచ్‌పల్లి ఖిల్లా గ్రామంలో సీఎం కప్ – 2023 క్రీడాపోటీలను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో టీవీఎస్ గోపిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్, లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్, ఖోఖో, పరుగుపందెం పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. ఆసక్తి గల స్త్రీ, పురుష క్రీడాకారులను ఎంపిక చేసి, పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.

ఆర్మూర్‌లో అవినీతి రాజ్యమేలుతోంది

ఆర్మూర్‌టౌన్: నియోజకవర్గంతో పాటు ఆర్మూర్ పట్టణంలో అవినీతిలో రాజ్యమేలుతుందే తప్ప ఎటువంటి అభివృద్ధి జరగలేదని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు నూతుల శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. ఆర్మూర్ పట్టణంలో బీజేపీ నాయకులు బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..100 పడకల ఆస్పత్రిలో రెగ్యులర్ స్టాఫ్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇండోర్ స్టేడియం రూ.లక్షలు వెచ్చించి నిర్మించినా ఇప్పటికీ ప్రారంభం కాకముందే శిథిలావస్థకు చేరుకుందన్నారు. ఆర్మూర్, మామిడిపల్లి, పెర్కిట్‌కు విడుదలైన నిధులను మళ్లీ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి చెప్పడం ప్రజలను మోసం చేయడమేనన్నారు. ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే అభివృద్ధిపై చర్చకు రావాలని సవాల్ విసిరారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

ఉత్తమ విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను అభినందిస్తున్న ఉమెన్స్ కళాశాల యాజమాన్యం

నిజామాబాద్ సిటీ: నగరంలోని కంఠేశ్వర్ ఉమెన్స్ కళాశాల విద్యార్థులు పలువురు ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించారు. ఈసందర్భంగా పాఠశాల యజమాన్యం, కళాశాల ప్రిన్సిపల్ వారిని సన్మానించారు. కరస్పాండెంట్ కిషన్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, కోశాధికారి పురం అబ్బన్న, ప్రిన్సిపల్ భారతి రెడ్డి ఉన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

ఇందల్వాయి: ప్రేయ వ్యవహారంలో ముస్లిం యువకుడి చేతిలో మోసపోయిన తిర్మన్‌పల్లి గ్రామానికి చెందిన బాధిత యువతి కుటుంబానికి బుధవారం మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి రూ.పదివేల ఆర్థిక సాయాన్ని అందించారు. ప్రేమ పేరుతో యువతులను మోసం చేస్తున్న వారిని శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

‘10 కిలోల కడ్తా తీస్తామని బెదిరిస్తున్నారు’

వేల్పూర్: అక్లూర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బాల్కొండ బీజేపీ నాయకులు డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామ కొనుగోలు కేంద్రంలో తడిసిన వడ్లను కొనుగోలు చేయడంలేదని ఆరోపించారు. తేమ పేరుతో క్వింటాల్‌కి రూ.10 కిలోల వడ్లను కడ్తా తీస్తామని రైస్ మిల్లర్లు బెదిరిస్తున్నారని అన్నారు. లేదంటే తిరిగి పంపిస్తామని రైతులను భయందోళనలకు గురిచేస్తున్నారని అన్నారు. అక్లూర్ గ్రామంలో వరి కోసి 40 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు సరిగ్గా కొనుగోలు చేయడం లేదని చెప్పారు. సమయానికి కొనుగోలు చేసి ఉంటే ధాన్యం వర్షానికి తడిసేది కాదని మండిపడ్డారు. జిల్లా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రైతులు ఇన్ని ఇబ్బందులు పడుతుంటే ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. ఆత్మీయ సమ్మేళనాలు అంటే ముందుంటారు కానీ రైతుల సమస్యలంటే వెనుకడుగు ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించారు. మంత్రి తక్షణమే స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. లేకుంటే ధర్నాకి దిగుతామని హెచ్చరించారు.



అక్లూర్‌లో ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీజేపీ నేత ఏలేటి మల్లికార్జున్‌రెడ్డి

నియామకం

ఆర్టీసీ స్టాండింగ్ కమిటీ..



ఖలీల్‌వాడి: నిజామాబాద్ జిల్లా ఆర్టీసీ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా సీనియర్ న్యాయవాది లింగం నియమితులయ్యారు. ఈసందర్భంగా లింగంకు బుధవారం ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ స్వీట్ తినిపించారు. జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులుగా నియమించిన ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యేకు బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,650	వెండి (కిలో)	78,300
22 క్యారెట్స్	57,766	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	క్యాప్సికం	30	50
బెండకాయ	25	40	గాజరుగడ్డ	20	30
బీరకాయ	30	50	పచ్చిమిర్చి	30	50
దొండకాయ	20	40	దోసకాయ	15	30
బీర్నిసుకాయ	50	70	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	20	40	గోబిపువ్వు	20	40
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	40	60
పుదీనా	40	60			

- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)
స్క్రీన్–1– ఉగ్రం–10.30
విరూపాక్ష –1.15,10.35
రామబాణం –4.30
పొన్నియిన్ సెల్వన్–2– 7.25
స్క్రీన్–2– గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ– 10.30 ,10.20
పొన్నియిన్ సెల్వన్–2 –1.30
ఉగ్రం –4.40,7.25
స్క్రీన్–3 –రామబాణం–10.30,7.30,10.30
గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ–1.20,4.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్–1– గార్డియన్స్ ఆఫ్ ది గెలాక్సీ(ఇంగ్లీష్) 3.15,6.30,9.45
స్క్రీన్–2– ఉగ్రం–10.00,4.15,10.30
రామబాణం –1.10,7.25
స్క్రీన్–3–ది కేరళ స్టోరీ(హిందీ),10.00,1.00 4.00,7.00,10.00
స్క్రీన్–4– ఇంగ్లీష్ మంజు(తెలుగు) 10.00
యాదగిరి అండ్ సన్స్–1.25
అరంగేట్రం–4.00
పొన్నియిన్ సెల్వన్–2,6.50 ,10.20

దేవి – పొన్నియన్ సెల్వన్ 2
నటరాజ్ – ఉగ్రం
లలితామహల్ – రామబాణం
విజయ్ – విరూపాక్ష

బీఎస్పీ సీఎం అభ్యర్థిగా ప్రవీణ్‌కుమార్ ఎంపిక హర్షణీయం

నిజామాబాద్‌నాగారం/ఖలీల్‌వాడి: బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను జాతీయ అధ్యక్షురాలు మాయావతి ప్రకటించడం అభినందనీయమని బీఎస్పీ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జీ నీరడి లక్ష్మన్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ అర్బన్ నియోజకవర్గం కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. ఈనెల 7న హైదరాబాద్‌లో మాయావతి ఆర్ఎస్పీని సీఎం అభ్యర్థిగా ప్రకటించడంపై ప్రజలందరు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. మాయావతికి ధన్యవాదాలు తెలిపారు. నిజామాబాద్ అర్బన్‌లో బీఎస్పీ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించడానికి కృషి చేస్తామన్నారు.



మాట్లాడుతున్న బీఎస్పీ నాయకులు

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

సిరికొండ: మండలంలోని పాకాల గ్రామంలో బుధవారం జరిగిన జిల్లా రైతుబంధు సమితి కోఆర్డినేటర్ మంజుల కూతురు లాస్య వివాహ వేడుకలో ఆర్టీసీ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

నెలాఖరు నుంచి గొర్రెలను పంపిణీ చేస్తాం

మాక్లూర్: జిల్లాలో ఈ నెలాఖరు నుంచి రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని మండల పశు వైద్యాధికారి కిరణ్ దేశ్‌పాండే వెల్లడించారు. బుధవారం కొత్తపల్లిలో జరిగిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ సబ్సిడీ పోను కుర్మ, గొల్ల కులస్తులు వారి వాటా కింద రూ.43 వేల 750లు నెఫ్ట్ ద్వారా చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వేముల పల్లి సుబ్బారావు, గొర్రె, మేకల పెంపకందారుల సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మండల పశువైద్యాధికారి కిరణ్

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం పిప్రిలో బుధవారం లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. సర్పంచ్ ఆసపురం దేవి శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ సోమ హేమంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నలుగురు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఎంపీటీసీ సురేశ్ పాల్గొన్నారు.

‘వడ్లు కొంటానన్న ఎమ్మెల్యే కనబడటం లేదు’

బోధన్: ఎడపల్లి మండల కేంద్రంలో మళ్లీ ఫ్లెక్సీల వివాదం తెరపైకి వచ్చింది. బీఆర్ఎస్, బీజేపీల మధ్య ఫ్లెక్సీల వివాదం తెరపైకి వచ్చింది. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో ఎమ్మెల్యే షకీల్ కనబడటం లేదని ఫ్లెక్సీలు బీజేపీ పేరిట వెలిశాయి. ఈ ఫ్లెక్సీలో తడిసిన ధాన్యం కొంటామన్న ఎమ్మెల్యే షకీల్ కనబడటం లేదని, ఇప్పటి వరకు గింజ కూడా కొనలేదని రాసి ఉంది. ఈ విషయం తెలుసుకొని బీఆర్ఎస్ నాయకులు ఫ్లెక్సీలను తొలగించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీరామ్ మాట్లాడుతూ.. ఆపదకాలంలో నేను ఉన్నానని ఎమ్మెల్యే, రైతులకు భరోసా కల్పించారని పేర్కొన్నారు. బీజేపీ నేతలు ఫ్లెక్సీలు కట్టడం సరికాదని తెలిపారు.



ఎడపల్లి మండల కేంద్రంలో వెలసిన ఫ్లెక్సీలు